

రజతోత్సవ సభా వేదిక పైనుంచి ఏర్పాట్లు పరిశీలిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పక్కన శాసనమండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, తాటికొండ రాజయ్య, కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకన్న, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, రాష్ట్ర నాయకుడు రాకేశ్‌రెడ్డి

# పరిశీలిస్తూ.. పర్యవేక్షిస్తూ

**రజతోత్సవ సభ ఏర్పాట్లు పరిశీలించిన కేటీఆర్**

**ప్రధాన వేదికపై నుంచి గ్రౌండ్ పరిశీలన**

- పార్కింగ్ స్థలాలు, బారికేడ్లు, వసతులపై రామన్న ఆరా
- సభకు వచ్చిన వారందరికీ వైద్యం అందుబాటులో ఉండాలని ఆదేశం

ఎల్కతుర్తి, ఏప్రిల్ 23 : ఈ నెల 27న ఎల్కతుర్తిలో జరగనున్న రజతోత్సవ సభ ఏర్పాట్లను బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిశీలించారు. మధ్యాహ్నం సభాస్థలికి చేరుకున్న కేటీఆర్‌కు ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ప్రతినిధులు పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఆ తర్వాత గ్రౌండ్ అంతా కేటీఆర్ క్షుణ్ణంగా పరిశీలన చేశారు. సభ కోసం సేకరించిన భూమి ఎంత, అందులో పార్కింగ్, సభా ప్రాంగణానికి ఎంత కేటాయించారనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. వరంగల్, కరీంనగర్, సిద్దిపేట రూట్లలో ఎక్కడ పార్కింగ్ స్థలాలు కేటాయించారు?, సభాస్థలికి ఎంత దూరంలో పార్కింగ్ కేటాయించారని ఆరా తీశారు. అలాగే పార్కింగ్, సభా స్థలానికి సంబంధించిన మ్యాప్‌ను కేటీఆర్‌కు చూపించి వివరాలు చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్ స్థలాల వద్ద వలంటీర్ల సేవలను వినియోగించుకోవాలని చెప్పారు. వేసవి దృష్ట్యా సభకు ప్రజలకు తాగునీటికి లోటు రాకుండా చూసుకోవాలని చెప్పగా, 10 లక్షల వాటర్ బాటిళ్లు, 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లు తెప్పిస్తున్నట్లు నిర్వాహకులు చెప్పారు. సభా ప్రాంగణంలోనే కాకుండా ప్రధాన రూట్లలో సైతం తాగునీరు, మజ్జిగ పాయింట్లు ఏర్పాటు చేయాలని కేటీఆర్ సూచించారు. మహిళలకు తాత్కాలిక టాయ్‌లెట్స్‌ను అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని, విద్యుత్ సమస్య తలెత్తితే ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా వీలైనన్ని ఎక్కువ జనరేటర్లను వినియోగించాలని కేటీఆర్ సూచించారు. లైటింగ్, సౌండ్ సిస్టం, ఎల్ఈడీ స్క్రీన్ల గురించి తెలుసుకున్నారు. లక్షలాది మంది వస్తారు కనుక దూరంలో ఉన్న వారికి కూడా కేసీఆర్ స్పీచ్ స్పష్టంగా వినిపించేలా, కనిపించేలా ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎండ తీవ్రత దృష్ట్యా సభికులకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా వెంటనే వైద్యం అందించేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అన్ని రూట్లల్లో అంబులెన్స్‌లతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. వీఐపీల వాహనాల పార్కింగ్, హెలీప్యాడ్ ల్యాండింగ్ స్థలాలను పరిశీలించారు. గత 20 రోజులుగా సభా ప్రాంగణంలో చేస్తున్న పనులపై కేటీఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సభాస్థలిలో చేయాల్సిన పలు పనులపై నేతలకు కేటీఆర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో సెల్ఫీలు, ఫొటోలు దిగేందుకు యువకులు, కార్యకర్తలు ఉత్సాహం చూపారు. సభావేదిక ముందు ఏర్పాటు చేసిన కేసీఆర్, కేటీఆర్‌ల కటౌట్ల ముందు కార్యకర్తలు ఫొటోలు దిగుతూ జై కేసీఆర్, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు. సమావేశంలో శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, తాటికొండ రాజయ్య, సత్యవతి రాథోడ్, డీ ఎస్ రెడ్యానాయక్, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, వొడితెల సతీశ్‌కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, చల్లా ధర్మారెడ్డి, గండ్ర వెంకటరమణారెడ్డి, బానోత్ శంకర్‌నాయక్, నన్నపునేని నరేందర్, కార్పొరేషన్ల మాజీ చైర్మన్లు గ్యాదరి బాలమల్లు, నాగుర్ల వెంకటేశ్వర్లు, కె వాసుదేవారెడ్డి, గెల్లు శ్రీనివాస్, ములుగు నియోజకవర్గ ఇన్‌చార్జి బడే నాగజ్యోతి, మారెపల్లి సుధీర్‌కుమార్, నాయకులు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, నాయకులు శ్రీపతి రవీందర్‌గౌడ్, ఎల్తూరి స్వామి, తంగెడ మహేందర్, గొల్లె మహేందర్, తంగెడ నగేశ్, పోరెడ్డి రవీందర్‌రెడ్డి, కడారి రాజు, మేకల స్వప్న, తంగెడ శాలిని, శ్రీపతి రమాదేవి, మునిగడప లావణ్య, పిడిశెట్టి రాజు, మదన్‌మోహన్‌రావు, కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌యాదవ్, జూపాక జడ్సన్ గొడిశాల వినయ్, సాతూరి శంకర్, దేవేందర్‌రావు, దుగ్యాని సమ్మయ్య, శివాజి, చిట్టిగౌడ్, ప్రహ్లాదరావు, ఉట్కూరి కార్తీక్, భగవాన్, నవీన్, కొంగ ప్రవీణ్, రాజేశ్వర్‌రావు, మేరి, కృష్ణవేణి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.



సెల్ఫీ పాయింట్ వద్ద మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుతో బీఆర్ఎస్ నాయకులు



హెలీపాడ్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ పోచంపల్లి, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది, వొడితెల తదితరులు



విద్యుత్ దీపాల వెలుగుల్లో ఎల్కతుర్తిలోని రజతోత్సవ సభా ప్రాంగణం

# గులాబీ జెండా వరంగల్ అండ

- ఉద్యమం నుంచి బీఆర్ఎస్‌కు బలం
- చరిత్రలో నిలిచిపోయే రజతోత్సవ మహాసభ
- విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



మాట్లాడుతున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

వరంగల్, ఏప్రిల్ 23(నమస్తే తెలంగాణ ప్రతినిధి) : ఎల్కతుర్తిలో జరగబోతున్న సభ ఆషామాషీ సభ కాదని, దేశ రాజకీయ చరిత్రలో నిలిచిపోయే మహాసభగా నిలుస్తుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మొదటినుంచీ గులాబీ జెండాకు ఉమ్మడి వరంగల్ జిల్లా అండగా ఉన్నదని పేర్కొన్నారు. ఉద్యమ ప్రస్థానంలో ఏ కష్టమొచ్చినా, ఏ ఇబ్బంది వచ్చినా కేసీఆర్ తిరిగి చూసింది వరంగల్ వైపే. జయప్రదంగా, అద్భుతంగా ఇక్కడ ఎన్నో మహాసభలు నిర్వహించుకున్నామని చెప్పారు. బీఆర్ఎస్‌కు 24 ఏండ్లు నిండి 25 సంవత్సరంలో అడుగు పెడుతున్న రజతోత్సవ వేడుకకు వరంగల్ వేదిక కావడం మనందరికీ గర్వకారణమని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యకర్తలు, నాయకులందరి కోరిక మేరకు మరో మహాసభకు వరంగల్‌ను వేదికగా ఎంచుకున్నామని చెప్పారు. బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభతో తెలంగాణ సాధన ఉద్యమం నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయని అన్నారు. రాజకీయ పార్టీకి రజతోత్సవం అనేది గొప్ప విషయమని బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు రజతోత్సవం ఒక ఉత్కృష్ట సందర్భమని తెలిపారు. రజతోత్సవం సందర్భంగా ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ మహాసభ ఏర్పాట్లను కేటీఆర్ బుధవారం మధ్యాహ్నం మండుటెండలో పరిశీలించారు. సభా ప్రాంగణం, వేదిక, పార్కింగ్, వైద్య సేవలు, తాగునీరు, ఇతర అన్ని పనులను పర్యవేక్షించారు. అనంతరం ఉమ్మడి జిల్లా బీఆర్ఎస్ ముఖ్య నేతలతో కలిసి మహాసభ ప్రాంగణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రజతోత్సవ మహాసభకు వస్తున్న జనాలతో ఈ రోజు ఒక దృశ్యం చూస్తే చాలా గొప్పగా అనిపించిందన్నారు. ఉద్యమ సమయంలో వరంగల్‌లో సభ జరిగినప్పుడు నర్సంపేట, పరకాల నుంచి ప్రభ బండ్లు వచ్చేవని, ఇప్పుడు సూర్యాపేట నుంచి బయలుదేరాయని తెలిపారు. గతంలో వరంగల్‌లో సభలు పెట్టినప్పుడల్లా భారీగా వచ్చే జనం, వాహనాలతో వరంగల్ నుంచి జనగామ వరకు ట్రాఫిక్ జామ్ అయ్యేదని, ఇప్పుడు అలాంటి ఇబ్బంది లేకుండా 2వేల మంది వలంటీర్లను నియమించుకున్నామని చెప్పారు. ఏప్రిల్ 27న మొత్తం రాష్ట్రంలోని 12,796 గ్రామ పంచాయతీల్లో.. అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీ వార్డుల్లో ఎక్కడికక్కడ గులాబీ జెండాలు ఎగురవేసి బయలుదేరాలని కోరారు. ఆ రోజు సాయంత్రం 4.30 గంటలకు కేసీఆర్ మహాసభ ప్రాంగణానికి చేరుకుంటారని, సాయంత్రం 5.30 గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని అంతకంటే ముందుగానే అందరూ ఇక్కడికి చేరుకోవాలన్నారు. ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ నిర్వహించే సభ ప్రభుత్వం మీద పోరాటానికో, ప్రజలను రెచ్చగొట్టేందుకు చేస్తున్నదో కాదని చెప్పారు. శాంతియుతంగా, బీఆర్ఎస్ 25వ వార్షికోత్సవం రజతోత్సవాన్ని జరుపుకొంటున్నామని, ఇప్పటివరకు ఉన్నట్లుగానే రాబోయే మూడు నాలుగు రోజులు ఎలాంటి అవాంతరాలు లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా యంత్రాంగానికి, పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామని చెప్పారు.

### నేతలకు అభినందనలు

మహాసభ కోసం 20రోజులుగా ఉమ్మడి జిల్లా నాయకులు చాలామంది కష్టపడుతున్నారని కేటీఆర్ అభినందించారు. 'సోదరులు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, గ్యాదరి బాలమల్లు, స్థానిక మాజీ శాసనసభ్యులు సతీశ్‌కుమార్ పూర్తిస్థాయిలో నిమ్నగమై ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాజయ్య, సత్యవతి రాథోడ్, శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, రెడ్యానాయక్, కవిత, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ రవీందర్‌రావు అందరూ వారి వారి నియోజకవర్గాల్లో జనసమీకరణ, అక్కడినుంచి ప్రజల పెద్దఎత్తున తరలివచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు' అని కేటీఆర్ అన్నారు.



**జమ్ము కాశ్మీర్ మృతులకు కేటీఆర్ సంతాపం**

జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిలో మరణించిన వారికి కేటీఆర్ సంతాపం వ్యక్తం చేశారు. సభా ఏర్పాట్లను పరిశీలించేందుకు వచ్చిన కేటీఆర్ పాత్రికేయుల సమావేశంలో ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో కలిసి రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# 'పోదాం పదరా' సీడీ ఆవిష్కరణ



సీడీనీ ఆవిష్కరిస్తున్న కేటీఆర్, పక్కన ఎర్రబెల్లి, సిరికొండ, గండ్ర

చిట్యాల, ఏప్రిల్ 23 : బీఆర్ఎస్ రజతోత్సవాన్ని పురస్కరించుకొని జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం చింతకుంట రామయ్యపల్లికి చెందిన గూడెపు హర్షవర్ధన్ రూపొందించిన 'పోదాం పదరా.. ఓరుగల్లు మహాసభకు' పాట సీడీని కేటీఆర్ ఆవిష్కరించారు. బుధవారం ఎల్కతుర్తి సభ ఏర్పాట్ల పరిశీలనకు వచ్చిన కేటీఆర్.. సిరికొండ మధుసూదనాచారి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గండ్ర వెంకటరమణారెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. పాట రూపకల్పనకు సహకరించిన బీఆర్ఎస్ చిట్యాల యూత్ మండల అధ్యక్షుడు తౌటం నవీన్‌ను, పాట రచయిత కళ్లెపల్లి సతీశ్‌ను, మ్యూజిక్ డైరెక్టర్ కిట్టుని, డీఓపీ, ఎడిటర్ వర్షిత్‌ను కేటీఆర్ అభినందించారు. కేసీఆర్ పథకాలను పాట రూపకంగా వినిపించిన హర్షవర్ధన్‌ను అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, బీఆర్ఎస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు అల్లం రవీందర్, పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేశ్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ షేడ్ నెట్‌ల ఏర్పాటు



హనుమకొండ పెట్రోల్ పంప్ వద్ద ఏర్పాటు చేసిన గ్రీన్ షేడ్ నెట్

**నమస్తే తెలంగాణ కథనానికి స్పందన**

వరంగల్, ఏప్రిల్ 23 : ఎండలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో గ్రేటర్ వరంగల్‌లోని ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద బల్దియా బుధవారం గ్రీన్ షేడ్ నెట్‌లు ఏర్పాటు చేసింది. వాహనదారులు ఎండ నుంచి ఉపశమనం పొందేలా చర్యలు తీసుకుంది. ఈ నెల 11న 'భానుడి భగ భగ.. ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద మాడుతున్న జనం' శీర్షికన 'నమస్తే తెలంగాణ' ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. దీనికి స్పందించిన కమిషనర్ అశ్విని తానాజీ వాకడే ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద గ్రీన్ షేడ్ నెట్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెంటీగ్రేడ్‌ను దాటుతుండడంతో నగరంలో మరిన్ని చలివేంద్రాలు ప్రారంభించాలని సూచించారు. దీంతో అధికారులు వరంగల్, హనుమకొండ ప్రధాన జంక్షన్ల వద్ద గ్రీన్‌షేడ్ నెట్‌లు ఏర్పాటు చేశారు. అలాగే వరంగల్ ట్రాఫిక్ సీఐ రామకృష్ణ సైతం స్పందించి పలు బస్ షెల్టర్ల వద్ద వీటిని కట్టించారు.

# ఊరూరా గులాబీ జెండా ఎగరాలి

- రజతోత్సవ సభకు దండులా కదలాలి
- మాజీ మంత్రి దయాకర్‌రావు
- ఎడ్లబండ్ల ర్యాలీకి ఎర్రబెల్లి, సత్యవతి స్వాగతం



ఎడ్లబండిని నడుపుతున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

తొర్రూరు/దంతాలపల్లి, ఏప్రిల్ 23: గ్రామ గ్రామాన గులాబీ జెండా ఎగరేసి రజతోత్సవ సభకు దండులా కదలాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పిలుపునిచ్చారు. ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా దండూరు మైసమ్మ, నెమ్మికల్ నుంచి మొదలైన ఎడ్లబండ్ల ర్యాలీ బుధవారం దంతాలపల్లి, తొర్రూరుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఎడ్లబండ్లకు మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్ బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు ఎడ్లబండ్లు నడుపుతూ కార్యకర్తల్లో హుషారు నింపారు. అనంతరం ఎర్రబెల్లి మాట్లాడుతూ సభకు రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మందితో సభ జరుగనుందని, కేసీఆర్ రావడంతో దద్దరిల్లనుందని అన్నారు. రజతోత్సవ సభకు రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులకు అనుమతిస్తే పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు బస్సులు రానివ్వకుండా అడ్డుపడుతున్నారని అన్నారు. రైతుబంధు అడిగితే పైసలు లేవని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా ఒప్పుకున్నాడని అన్నారు. కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి అంజయ్య, పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రదీప్‌రెడ్డి, పార్టీ కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, పార్టీ సీనియర్ నాయకులు ఎన్నమనేని శ్రీనివాస రావు, మణిరాజు, రవి, శంకర్, జైసింగ్,ఎస్కే అంకూస్, కాలూనాయక్, వెంకన్న, జాటోత్ స్వామి, భాస్కర్, సోమలింగం, డిష్ శ్రీనివాస్, ఎల్పుకొండ రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

**ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరికలు**

కాశీబుగ్గ/ఐనవోలు : వరంగల్ నగరంలోని 3వ డివిజన్‌లోని ఆరెపల్లిలో కాంగ్రెస్, బీజేపీ, సీపీఐ పార్టీల నుంచి షేక్ ఉస్మాన్, షేక్ ఆదాం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అదేవిధంగా ఐనవోలు మండలంలోని లింగమోరిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు గులాబీ కండువా కప్పుకున్నారు. వీరికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని అన్నారు. కాంగ్రెస్‌తో అభివృద్ధి శూన్యమని, మళ్లీ కేసీఆరే రావాలని ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా పెట్టిన గొప్ప నాయకుడు కేసీఆర్ అన్నారు. కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా మాజీ అధ్యక్షురాలు ఎల్లావుల లలితాకుమార్ యాదవ్, నేరెళ్ల రాజు, ఇట్యాల హరికృష్ణ, మాజీ కార్పొరేటర్లు వీర భిక్షపతి, చింతల యాదగిరి, బీఆర్ఎస్ ఐనవోలు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తక్కళ్లపల్లి చందర్‌రావు, కన్వీనర్ తంపుల మోహన్, ఇన్‌చార్జి గుజ్జగో పాల్‌రావు, నాయకులు మంగ నర్సయ్య, కమలాపురం సుధాకర్, కందగట్ల మోహన్, కాడబోయిన భిక్షపతి, జన్ను రాంబాబు, జన్ను సారంగపాణి, దేవదాసు, మాజీ ఎంపీటీసీ దామెర అనూష, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్‌కే జిందా, కుంట తిరుపతి పాల్గొన్నారు.



దంతాలపల్లి : ఎడ్లబండ్లకు స్వాగతం పలుకుతున్న సత్యవతిరాథోడ్

# జన సమీకరణపై కేటీఆర్ సమీక్ష

**ఉమ్మడి జిల్లా నేతలకు దిశానిర్దేశం**

హనుమకొండ, ఏప్రిల్ 23 : రజతోత్సవ మహాసభ నిర్వహణ, జన సమీకరణపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం హనుమకొండలోని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఇంట్లో వరంగల్ ఉమ్మడి జిల్లా నేతలతో సమీక్షించారు. గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి సభను విజయవంతం చేసేలా నాయకులు సమన్వయంతో పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. జనసమీకరణకు జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు ఉమ్మడి జిల్లాలో పర్యటించి అవసరమైన సూచనలు, సలహాలు అందజేయాలని మాజీ మంత్రి ఎర్రబెల్లిని కేటీఆర్ కోరారు.



ఎర్రబెల్లి నివాసంలో ఉమ్మడి జిల్లా నేతలతో సమావేశమైన కేటీఆర్

# విద్యార్థుల ఇంటి బాట..

*పాఠశాలలకు ప్రభుత్వం గురువారం నుంచి వేసవి సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు ఇంటిబాట పట్టారు. వార్షిక పరీక్షలు ముగియడం, బుధవారం స్కూళ్లకు చివరి పని దినం కావడంతో ఎంజేపీ, కేజీబీవీ, ఇతర ఆశ్రమ పాఠశాలలకు విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకున్నారు. తమ పిల్లల పెట్టే బేడె సర్ది సొంతూళ్లకు తీసుకొని వెళ్లారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ప్రయాణ ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి. పలువురు బైక్‌లు, కార్లలో బయలుదేరగా, మరికొందరు బస్సులు, ఇతర వాహనాలను ఆశ్రయించి ఇళ్లకు చేరుకున్నారు. కాగా, వేసవి సెలవులు ముగిసిన అనంతరం జూన్ 12న పాఠశాలలు తిరిగి తెరచుకోనున్నాయి.* - నమస్తే నెట్‌వర్క్





హసన్‌పర్తి మండలం ఎల్లాపూర్ ఎంజేపీ పాఠశాల నుంచి ఇళ్లకు వెళ్తున్న విద్యార్థులు